# The Baptist Tabernacle of Los Angeles

1329 South Hope Street, L.A. Civic Center

Mailing Address:
P. O. Box 15308
Los Angeles, CA 90015

Phone: (213) 744-9999

E-mail: rlhymersjr@sbcglobal.net

www.sermonsfortheworld.com

www.baptisttabernacle.com




Dr. R. L. Hymers, Jr.
Senior Pastor

Dr. Christopher L. Cagan
Associate Pastor

Dr. Kreighton L. Chan
Assistant Pastor

డిసెంబర్, 2017

ప్రియ స్నేహితుడా:

"భయములన్నిటికీ వ్యతిరేకంగా " అనునది నా జీవిత కథ, దానిని కొన్ని రోజుల క్రితం ముగించాను. నా పుస్తకాన్ని పొగడిన వారిలో డాక్టర్ బాబ్ జోన్స్ III, ఒకరు ఆయన నన్ను "ప్రవక్త" అని పిలుస్తారు. డాక్టర్ బిల్ మున్రో, రెండుసార్లు బిబిఎఫ్ఐ (BBFI) కు అధ్యక్షులు, ఆయన అన్నారు, "హైమర్స్ ఆధునిక కాలపు దానియేలు ." మరియు డాక్టర్ హెర్ బెర్ట్ రాలింగ్స్, బిబిఎఫ్ (BBF) పితరుడు డాక్టర్ జాన్ రాలింగ్స్ కుమారుడు, రాలింగ్స్ పునాది అధినేత , నన్ను ఇలా పిలిచాడు , "ఒక అమెరికా మూల పురుషుడు! ఒక దర్శనకారుడు! వ్యత్యాసము చూపడానికి ఆయన జీవితమూ తపన కలిగి ఉంది. " డాక్టర్ నీల్ వీవర్, లూసియానా బాప్టిస్టు విశ్వ విద్యాలయ అధ్యక్షుడు, అన్నాడు, "ఒక ధైర్యవంతుని గూర్చిన ఆశ్చర్య పరిచే ప్రేరేపించే పుస్తకము ." వార్తా వ్యాఖ్యాత డాక్టర్ డాన్ బాయిస్ అన్నాడు, "'భయములన్నిటికి వ్యతిరేకంగా ' బోధకులే కాదు , అందరు చదవాలి. హైమర్స్ అందరికి ఒక మాదిరి ... ఆయన కథ ప్రస్తుత అవసరానికి అనువైనది – ధైర్యము, సమర్పణ, గునశీలత. " డాక్టర్ ఎడి పుర్వానియో, ఇండోనేషియాకు మన మిసేనరీ , అన్నాడు, "నేను ఎక్కువగా ఈ పుస్తకాన్ని సిఫారసు చేస్తున్నాను . దేవుడు ఒక వ్యక్తితో ఉన్నప్పుడు అతడు ఓడిపోడు. డాక్టర్ హైమర్స్ ఒక నాయకుడు చాలా భయంకర యుద్ధాల ద్వారా జీవించారు."

జాన్ సామ్యూల్ కాగన్ మన సహాయక సంఘ కాపరి డాక్టర్ క్రిస్టాఫర్ ఎల్. కాగన్ ఆయన భార్య డాక్టర్ జుడిత్ కాగన్ ల కుమారుడు. జాన్ పరిచర్యలో ఉన్నాడు, నాకు సహాయకుడుగా పని చేస్తున్నాడు. మన సంఘములో జరిగిన అతి ప్రాముఖ్యమైన విషయము జాన్ సువార్తను ప్రకటించడానికి సమర్పించుకోవడం. అతడు ఇప్పుడు బయోలా విశ్వవిధ్యాలయములోని తాల్ బోట్ వేదాంత పాఠశాలలో "ఒక" విద్యార్థి. జాన్ నా జీవిత చరిత్రకు ఉపోద్కాతము రాసాడు. అతనన్నాడు, "డాక్టర్ హైమర్స్ కు క్రీస్తు కొరకు ఒకే మనస్సు కలిగి యున్నాడు మరియు సంఘము మెరుగైన ఆటగాళ్ళను, రాజకీయ ప్రబుద్ధులను యోధులను కలిగి ఉంది...77 సంవత్సరాల వయస్సులో, కేన్సర్ తో (తగ్గినది) వైద్యము ద్వారా వచ్చిన బలహీనతతో ఉన్నారు, చాలామంది విశ్రాంతి తీసుకునేవారు. కాని డాక్టర్ హైమర్స్ మన సంఘము కొరకు దేవుని కొరకు పోరాటము చేస్తూ ఉన్నాడు! ఆయన కష్టంగా వేదిక దగ్గరకు వచ్చి బోధించడం చూస్తున్నాను. మొన్నటి రాత్రి తక్కువ నిద్రతో, నడవలేని పరిస్థితిలో, కడుపు బాధతో, ఆయన క్రీస్తుచే బలపరచబడి వేదికపై, స్థిరంగా నిలబడగలుగుతున్నాడు. ఆయన ఎలా బోధిస్తాడు? సింహము వలే! ఆయన బలహీన

ప్రసంగాలు చాలామంది చెప్పే వాటితో పోలిస్తే చాలా విజ్రుంభణతో కూడినది! అందుకే ప్రపంచమంతా కాపరులు ఈయన ప్రసంగాలు వారి వేదికలపై బోధిస్తారు...ఈనాడు పదానికి పదము ప్రసంగ ప్రతులు డాక్టర్ హైమర్స్ వి 36 భాషలలోని తర్జుమా చేయబడుచున్నాయి...ప్రపంచమంతటిపై శక్తివంతమైన ప్రభావము ఉండేటట్టు దేవునిచే ఆయన ప్రసంగాలు వాడబడుతున్నాయి. గత సంవత్సరము 1.5 మిలియన్ల మంది 218 దేశాలలో ఆయన ప్రసంగాలు చదివారు, ఆయన విడియోలు www.sermonsfortheworld.com లో చూసి ప్రేరేపించబడ్డారు...డాక్టర్ హైమర్స్ జీవిత కథ మీరు క్రీస్తు కొరకు జీవించేలా ప్రేరేపిస్తుంది - మిమ్ములను ఆయన బాగా ప్రేమించాడు నమ్మకంగా సేవించాడు. డాక్టర్ హైమర్స్ గతకొద్ది వారాలలో తను బలమును తిరిగి పొందుకున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. కేన్సర్ తిరిగి రాకుండా ఆయన ఇంకా చాలా సంవత్సరాలు జీవించాలని నా ప్రార్ధన."

డాక్టర్ రోబర్ట్ ఎల్. సమ్నర్, జాతీయంగా పేరు పొందిన సువార్తికుడు "బైబిలు పర సువార్తికుడు" సంపాదకుడు అన్నాడు, "సత్యము కొరకు నిలబడడానికి ఇష్టపడే వ్యక్తి అంటే నేను ప్రశంసించి అభినందిస్తాను...అన్ని అతనికి ప్రతికూలంగా ఉన్నాను. రోబర్ట్ లెస్ లీ హైమర్స్, జూనియర్ అలాంటి క్రీస్తు క్రైస్తవ సేవకుడు!" (***The Honor Was All Mine: Giants of the Faith Whose Paths Crossed Mine,*** 2015, pp. 104, 105). మీరు నా స్వీయ చరిత్రను తీసుకోవచ్చు, ***అన్ని భయములకు వ్యతిరేకంగా,*** డాక్టర్ క్రిష్టొఫర్ ఎల్. కాగన్ గారికి (323)735-3320 నంబర్ పైన ఫోను చేయడం ద్వారా చేయవచ్చు ఆ పుస్తకం 2018 వసంత కాలములో అందుబాటులోనికి వస్తుంది.

నోవాసాంగ్ మన సంఘములో బోధించడానికి పిలువబడిన మరియొక యవనస్తుడు. అతడు కళాశాల డిగ్రీ ముగించుకొని సెమినరీ హాజరు అవుతాడు. నా తరువాత జాన్ కాగన్ సంఘ కాపరి అవుతాడు అతనికి నోవా సహాయకుడుగా ఉంటాడు. నోవా మరియు జాన్ చక్కని యవ్వన బోధకులు. మునుపు ఈ సంవత్సరము నోవా ఇండోనేషియా చైనాలలో బోధించాడు. జాన్ డొమినియన్ రిపబ్లిక్ మరియు రెండు సువార్తిక కూటాలలో ఇండియాలో ప్రసంగించాడు. జాన్ నోవాలు డాక్టర్ కాగన్ తో కలిసి ఆఫ్రికా వెళ్లి, అక్కడ ఉగాండా, కెన్యా మరియు ర్వాండాలలో వచ్చే జనవరిలో బోధిస్తారు.

మేము మరాఠిని (ఇంకొక ఇండియాభాషను) మరియు క్రియోలే (హాయిటే భాషను) ఈ సంవత్సర ఆరంభములో కలిపాడు. అలా పదము నుండి పదము ప్రసంగ ప్రతులు ఇప్పుడు మా వెబ్ సైట్ లో 36 భాషలలో అందుబాటులో ఉన్నాయి!

నా భార్య ఇలియానా నేను మా 35వ వివాహ వార్షికోత్సవము సెప్టెంబర్ లో జరుపుకున్నాం. ఇలియానా మన సంఘములోని యవన స్త్రీల పరిచర్యకు భాధ్యురాలిగా ఉన్నారు. వారిని చూసుకోవడం ద్వారా ఆమె అద్భుత పరిచర్య చేస్తున్నారు. ఇలియానా అన్ని సంస్కృతులు కలిగిన వ్యక్తి, చాలామంది అమ్మాయిలూ అలాంటి వారు ఆమె గౌటెమాలా వాస్తవ్యురాలు!

నా కుమారులు రోబర్ట్ జాన్ వెస్లీలు మన సంఘములో అద్భుతముగా నాకు సహాయము చేస్తున్నారు. ఫిబ్రవరిలో నా కుమారుడు రోబర్ట్ కు తన భార్య జిన్ కు కుమార్తె శారా పుట్టబోతుంది. వారి తొలి కుమార్తె హన్నా రెండు సంవత్సరాల ప్రాయము గలది. ఇప్పటికే తను నడుస్తుంది మాట్లాడుతుంది - ఆమె అద్భుతమైన బిడ్డ నన్ను ఎప్పుడు చూసినా ముద్దు పెట్టుకుంటుంది! నా హృదయము ఆనందముతో పాడాలే తను చేస్తుంది!

నవంబర్ లో 13 మంది యవనస్తులకు బాప్తిస్మమిచ్చాను, వారిలో ముగ్గురు లోకము నుండి రక్షింపబడ్డారు – డేనీ కార్లస్, తిమోతి చాన్, జోసఫ్ గాంగ్, జూడీ లీ, థామస్ లువాంగ్, యోహానా సుకమోటా, మిమ్ వ్యూ, టుమ్ జియ, జెస్సికా ఇన్, అయోకా జహంగ, అలిసియా జకమిక్ జిన్, బల్ యాంగ్ జాంగ్. వారి పేర్లు బట్టి మీరు చెప్పవచ్చు వీరు వేరు వేరు రకాల యవన క్రైస్తవులు. 20 గుంపుల నుండి వచ్చినవారు మన గొప్ప సంఘములో సభ్యులుగా ఉండడంను బట్టి మేము చాలా గర్విస్తున్నాము మన సంఘము లాస్ ఎంజిలాస్ నడి బొడ్డున ఉంది! నవంబర్ లో 5 మంది యువకులను పరిచారకులుగా తీసుకున్నాము – ఆరోన్ యాన్సీ, క్యూ డాంగ్ లీ, జాక్ గ్నాన్, నోవాసాంగ్ మరియు జాన్ సామ్యూల్ కాగన్. ఆది సంఘపు మాదిరి గైకొంటున్నాము, జాన్ మొదటదిగా ఎన్నుకొనబడ్డాడు తరువాత రెండేళ్ళ తరువాత వేదాంత పట్ట భద్రుడయిన తరువాత మన సంఘ కాపరిగా అభిషేకింపబడతాడు. జాన్ ఇప్పటికే చాలా ఆదివారము ఉదయాలు ప్రతివారము మనలను దర్శిస్తున్న యవనస్తులతో మాట్లాడుతున్నారు. అతడు పరిచర్యలో నా "కుమారుడు." మన వెబ్ సైట్ (www.sermonsfortheworld.com) లో అతని ప్రసంగాలు చూడండి. ప్రతి ఆదివారము సాయంకాలము శనివారము సాయంకాలము నేను బోధించగలిగినంత కాలము బోధిస్తాను.

వచ్చే సంవత్సరము పరిచర్యలో నా 60 వ వార్షికోత్సవము జరుపుకోబోతున్నాము! 60 సంవత్సరాలుగా నేను బోధిస్తున్నాను అనే విషయము నేను నమ్మలేకపోతున్నాను! నా కేన్సర్ తగ్గుతుంది. అది రాకుండా నేను మన అద్భుత సంఘములో జాన్ నోవాలతో పాటు 70 వ సంవత్సరము వరకు ప్రసంగించునట్లు, నా కొరకు ప్రార్థించండి! ఇలియానా పరిచర్యలో నా భాగస్వామి. ప్రతిరోజూ తను నాతో పాటు పనిచేస్తుంది, ఈ దుష్ట పట్టణమైన లాస్ ఎంజిలాస్ లో లోకములో ఉన్న యవనస్తులను సంపాదించడంలో. నా సహాయ కాపరి, డాక్టర్ క్రిష్టఫర్ ఎల్. కాగన్ లేకుండా, ఇదంతా సాధ్యము కాదు. నేను డాక్టర్ క్రైటన్ ఎల్. చాన్, శ్రీమతి ఎమ్మా సాలాజార్, మరియు మన పరిచారకులకు అనువాదకులకు, నివాళులు అర్పించాలి వారు లేకుండా ఈ పరిచర్య అసంభవము!

మనము జనవరి 29 న చైనీయ నూతన సంవత్సరము జరుపుకున్నాము. నోవాసాంగ్ ఉదయపు ఆరాధనలో బోధించారు మరియు డాక్టర్ క్రైటన్ ఎల్. చాన్ సాయంకాలము బోధించారు. నేను నా కుటుంబాన్ని పుర్ టో వల్లార్టా, మెక్సికోకు ఏప్రిల్ లో, సెలవు మీద నా కుమారుడు రోబర్ట్, జిన్ బిడ్డ హన్నాలతో పాటు వెళ్ళాము, నా కుమారుడు వెస్లీ, ఇలియాన తల్లి లిండా, ఇలియానా కూడ నాతో వచ్చారు. అది అందముగా, వెచ్చగా విశ్రాంతి కరముగా తోచింది. డాక్టర్ రోబర్ట్ ఎల్. సమ్నర్, డిసెంబర్, 2016 లో, 94 వ ఏట మరణించారు అతడు అతని పుస్తకాలన్నీ మన వెబ్ సైట్ లో అమ్మడానికి ఉంచి నన్ను ఆశ్చర్యపరిచాడు. ఈ స్థలములో మాత్రమే డాక్టర్ సమ్నర్ పుస్తకాలు కొనబడతాయి – www.sermonsfortheworld.com. మొదటి పేజీలో వెనుక భాగము నలుపుగా ఉండి దానిపై ఉన్న ప్రకటన చూడండి. ఆగష్టు నుండి శీతాకాలము వరకు మేము ఉజ్జీవముపై దృష్టి పెట్టాము. నేను ప్రతిరాత్రి, నలభై సార్లకు పైగా ప్రసంగించాను, ప్రభువు దిగి వచ్చాడు చాలామంది మార్పు చెందారు, ఇతరులు ఉజ్జీవింప బడ్డారు. ఇది రెండవసారి దేవుడు క్రిందికి దిగి వచ్చి నూతనత్వముతో మన సంఘాన్ని ఆశీర్వదించాడు! వచ్చే సంవత్సరము ఎక్కువ ఉజ్జీవము కొరకు ప్రార్థిస్తున్నాము! డాక్టర్ చాన్ కుమారుడు తిమోతి పరిచారకుడయ్యాడు అతడు అక్టోబర్ 8 వ తేదీన చైనీయ మిడ్-ఆటమ్న్ పండుగలో శక్తివంతమైన ప్రసంగము చేసాడు. నా స్వీయ చరిత్ర ముద్రింపబడిన తరువాత

వచ్చే సంవత్సరము ఉజ్జీవము అనే అంశముపై, ఒక పుస్తకము వ్రాయాలని అనుకుంటున్నాను. ఈ పని నిమిత్తము దయచేసి ప్రార్ధించండి.

రేపు కృతజ్ఞతలు చెల్లించే దినము. మాతోపాటు సంతోషించడానికి నా భార్య 40 మందిని మా గృహానికి ఆహ్వానించింది. మా ప్రార్ధన ఈ అందమైన అర్ధవంతమైన క్రిస్మస్ దినాలలో క్రీస్తు మీ గృహాలలో ఉండాలని నా ప్రార్ధన. దేవుడు మీ అందరిని దీవించును గాక!



తాతగారు హైమర్స్ ఆయన మధుర మనవరాలు, హాన్నా!

యేసు నామములో మీ,



ఆర్. ఎల్. హైమర్స్, జూనియర్
డి.మిన్., టిహెచ్.డి., లిట్.డి.
ఫిలిప్పీయులకు 4:13

కనుగొనండి గత సంవత్సరం సుమారు 120,000 మంది బోధకులు మన వెబ్ సైట్ వెళ్ళారో. ఇది వందల కొలది పదము నుండి పదము ప్రసంగ ప్రతులను సుమారుగా 36 భాషలలో అందచేస్తుంది, మరియు 3 భాషలలో విడియోలను అందిస్తుంది. మీరు ప్రసంగీకులైతే, మీరు నన్ను ఇష్టపడితే, ప్రసంగ ప్రతులను చూడండి అప్పుడప్పుడు ప్రసంగాలలో "ఇరుక్కుపొండి." ఈ సంవత్సరము సుమారుగా WWW.SERMONSFORTHEWORLD.COM. ద్వారా 1,500,000 మంది (వారిలో 120,000 మంది ప్రసంగీకులు) సహాయము పొందుకున్నారు.



శ్రీమతి అరెడోండా, వెస్లీ, శ్రీమతి హైమర్స్, రోబర్ట్ లెస్ లీ హన్నాను ఎత్తుకుంది, జిన్ హైమర్స్ (రోబర్ట్ భార్య) డాక్టర్ హైమర్ తో పాటు మెక్సికోలో, ప్యూర్టో వల్లార్టా హోటల్ నందు.




డాక్టర్ హైమర్స్ ఆయన పుట్టిన రోజు కేకుపై 76 సంఖ్య చూచి ఆశ్చర్య పోతున్నారు!



డాక్టర్ హైమర్స్ కుమార్తె బల్యాంగ్ జాంగ్ కు బాప్తిస్మమిస్తున్నారు.



డాక్టర్ హైమర్స్ బాప్తిస్మము పొందిన వారికి స్కోఫీల్డ్ పఠన బైబిలు ఇస్తున్నారు.

*మా ప్రసంగ వెబ్ సైట్ వందలాది పదము నుండి పదము ప్రతులను తర్జుమా చేసి తెలుగు మరియు ఇతర 35 భాషలలోను WWW.SERMONSFORTHEWORLD.COM లో అందచేస్తుంది.*

*మరియు, మా సంఘ వెబ్ సైట్ ను WWW.BAPTISTTABERNACLE.COMలో చూడండి.*



హన్నా హైమర్స్ తన ముత్తాతతో,
రఫెల్ స్యేల్లార్, గౌటెమాలా!



నూతనంగా అభిషేకింపబడిన పరిచారకులు (మొదటి వరుస)
నూతనంగా బాప్తిస్మము పొందిన సభ్యులు (వెనుక వరుస).




శ్రీమతి హైమర్స్ పుట్టినరోజు. డాక్టర్ హైమర్స్
బిడ్డ హన్నాకు పుట్టినరోజు కేకు తినిపిస్తున్నారు!



డాక్టర్ మరియు శ్రీమతి హైమర్స్.

*మా ప్రసంగ వెబ్ సైట్ వందలాది పదము నుండి పదము ప్రతులను తర్జుమా చేసి తెలుగు మరియు ఇతర 35 భాషలలోను WWW.SERMONSFORTHEWORLD.COM లో అందచేస్తుంది.*

*మరియు, మా సంఘ వెబ్ సైట్ ను WWW.BAPTISTTABERNACLE.COMలో చూడండి.*



డాక్టర్ హైమర్స్ జాన్ సామ్యూల్ కాగన్ తో
మరియు అతని ప్రియురాలు జూలీ సివిలేతో.



విన్స్టన్ సాంగ్ గారు, మాగొప్ప చైనీయ అనువాదకులు (మధ్యలో).
జాన్ సామ్యూల్ కాగన్ (ఎడమ వైపు) నోవాసాంగ్ (కుడివైపు).



జాన్ సామ్యూల్ కాగన్ డొమినికన్ రిపబ్లిక్ లో బోధిస్తుండగా,
అతని తండ్రి, డాక్టర్ కాగన్, స్పానిస్ లోనికి తర్జుమా చేస్తున్నారు.



జాన్ సామ్యూల్ కాగన్ ఇండియాలో
ఒక కూటములో ప్రసంగించుచున్నారు.

*మా ప్రసంగ వెబ్ సైట్ వందలాది పదము నుండి పదము ప్రతులను తర్జుమా చేసి తెలుగు మరియు ఇతర 35 భాషలలోను WWW.SERMONSFORTHEWORLD.COM లో అందచేస్తుంది.*

*మరియు, మా సంఘ వెబ్ సైట్ ను WWW.BAPTISTTABERNACLE.COMలో చూడండి.*